Mana Telangana Dt 10/06/18.

# కారిడార్లకు యూనిక్ నెంబర్లు

▶ చిరునామాను గుర్తించడం ఇక ఈజీ

▶ మెట్రో రైలును గూగుల్‌కు అనుసంధానం



మన తెలంగాణ/సిటీబ్యూరో

మెట్రో రైలును హెచ్ఎంఆర్ సంస్థ.. గూగుల్‌కు అనుసంధానం చేయనున్నది. అంతేకాకుండా మెట్రో పిల్లర్లకు ప్రత్యేక యూనిక్ నెంబర్లను కేటాయించనున్నది. ఇప్పటికే నాగోల్ నుంచి మియాపూర్ వరకు ఉన్న మెట్రో పిల్లర్లకు నంబరింగ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. భవిష్యత్తుల్లో అన్ని మెట్రో కారిడార్‌లలో నంబరింగ్ విధానాన్ని తేబోతున్నది మెట్రో. ఏదైనా అడ్రస్ (చిరునామా) కనుక్కోవాలంటే నగర వాసులు ఎంతో ఇబ్బందులు పడాల్సి వచ్చేది. ఎంతో అవసోపాలు పడితేగానీ ఈ మహానగరంలో అడ్రస్ పట్టుకోవడం అంత సులువైన విషయం కాదు. ఇక కొత్త వారు గనుక నగరానికి వచ్చి తమ ఏదైనా అడ్రస్ కోసం గంటల తరబడి వెతకాల్సివచ్చేది. ఇక మీదట ఇలాంటి ఇబ్బందులు లేకుండా హైదరాబాద్ మెట్రోరైల్ మిగతా 10లో..

విశ్వనగరి | ఆదివారం | 10, జూన్, 2018

## కారిడార్లకు యూనిక్ నెంబర్లు

(మొదటి పేజీ తరువాయి)

సరికొత్త విధానాన్ని తెరపైకి తీసుకొస్తోంది. మెట్రో కారిడార్‌లోని మెట్రో పిల్లర్లకు ప్రత్యేక యూనిక్ నంబర్లను ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే నాగోల్ నుంచి మియాపూర్ కారిడార్‌లోని సగం మెట్రో పిల్లర్లకు నంబరింగ్ ఇచ్చారు. నాగోల్ నుంచి శంషాబాద్ వరకు కూడా మెట్రో పిల్లర్లకు నంబరింగ్‌లను అధికారులు ఇస్తున్నారు.

అన్ని కారిడార్లకు... నగరంలో మూడు కారిడార్లలో 72 కిలోమీటర్ల మేరకు మెట్రో నిర్మాణపు పనులు జరుగుతున్నాయి. కారిడార్1లో మియాపూర్ నుంచి ఎల్బీనగర్ (27కి.మీ), కారిడార్2లో జేబీఎస్ నుంచి ఫలక్‌నుమా (15), కారిడార్3లో నాగోల్ నుంచి రాయదుర్గ్ (28 కి.మీ) ఉన్నాయి. అయితే ఇప్పటికే నాగోల్ నుంచి మియాపూర్ (30కి.మీ) వరకు మెట్రో రాకపోకలు సాగుతున్నాయి. రోజుకి 80 వేల మంది మెట్రోలో జర్నీ చేస్తున్నారు. మిగతా ప్రాంతాల్లో మెట్రో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఆగస్టులో అమీర్‌పేట్–ఎల్బీనగర్, అక్టోబర్‌లో అమీర్‌పేట్–హైటెక్‌సిటీ మార్గాలు అందుబాటులోకి రానున్నాయి. అయితే ఈ మూడు కారిడార్లకు నెంబర్లు ఇస్తున్నారు. కారిడార్1కు 'ఏ', కారిడార్2కు 'బి', కారిడార్3కు 'సి' నంబరింగ్ విధానాన్ని ఇస్తున్నారు. ఈ నంబరింగ్ విధానం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందని మెట్రో ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు. రెండవ దశ మెట్రో కారిడార్‌కు కూడా ప్రత్యేక నెంబర్లను ఇవ్వనున్నారు. ఈ విధానంతో చిరునామాలు తేలికగా కనుగొనే వీలుంటుందని చెప్పారు. మెట్రోను గూగుల్‌కు అనుసంధానం చేసి ప్రతి మెట్రో పిల్లర్ల నెంబర్లకు జీపీఎస్‌కు అనుసంధానం చేయనున్నారు. ప్రతి మెట్రో స్టేషన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు చార్జింగ్ చేసుకునేలా వెహికిల్ చార్జింగ్ యంత్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే 34 స్టేషన్లలో వీటిని ఏర్పాటు చేసినట్లు మెట్రో ఎండీ తెలిపారు.